క్లుప్తంగా

స్వాతంత్య్ర సమరయోధుడు మృతి



బుచ్చిరెడ్డి (ఫైల్)

నడికూడ : మండలం రాయపర్తి గ్రామానికి చెందిన స్వాతంత్య్ర సమరయోధుడు కోరెం బుచ్చిరెడ్డి (95) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని పలువురు పరామర్శించారు.

కేవీపీఎస్ బైక్ ర్యాలీ



శాయంపేట : కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి (కేవీపీఎస్) ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీ మండలంలోని ప్రగతిసింగారం గ్రామానికి సోమవారం చేరుకుంది. ఈ సందర్భంగా ఏబీఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కల్యాణ్ స్వాగతం పలికి మద్దతు ప్రకటించారు. అనంతరం కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ మాట్లాడారు. కులమతాలను నశింపజేసి సమసమాజాన్ని నిర్మించడమే డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని చెప్పారు. కులవివక్షను నిర్మూలించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు సాంబయ్య, బొట్ల కుమార్, మండల కార్యదర్శి మామిడి రమేష్, రాజేష్, మనోజ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక



అధ్యక్షుడు కమల్

కమలాపూర్ : ఎలక్ట్రికల్, ప్లంబర్స్ అసోసియేషన్ మండల కార్యవర్గాన్ని మండల కేంద్రంలో సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భూతాల కమల్ హాసన్, ఉపాధ్యక్షుడిగా కోడిగూటి సంతోష్, ప్రధాన కార్యదర్శిగా గాజుల మల్లేష్, కోశాధికారిగా మల్గాం రమేష్, కార్యవర్గ సభ్యులుగా కొలిపాక రాకేష్, సంగ నరేష్, యాసిన్, ఎం.అనిల్, ఎ.రాములు, ఎ.శ్రీకాంత్, టి.వేణు, కె.సంతోష్, ఎం.బాబురావు ఎన్నికయ్యారు.

అంబేడ్కర్ యూత్ కమిటీ..



ఐనవోలు : మండలంలోని పంథిని గ్రామంలో అంబేడ్కర్ యూత్ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జన్ను సురేష్, ఉపాధ్యక్షుడిగా గద్దల రాము, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపెల్లి వంశీ, సంయుక్త కార్యదర్శిగా ముంజ శ్రీకాంత్, కోశాధికారిగా ముంజ నవీన్, కార్యవర్గ సభ్యులుగా ఐలపాక వంశీ, జన్ను బన్నీ, బరిగల ప్రసాద్, ఐలపాక దయాకర్, ముంజ రాజ్‌కుమార్‌లను ఎన్నుకున్నట్లు జిల్లా నాయకుడు సదానందం తెలిపారు. యూత్ కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

కమలాపూర్ : మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. ఎంపీపీ తడక రాణి అధ్యక్షతన సమావేశం ప్రారంభించగా ఎంపీటీసీలు పూర్తిస్థాయిలో హాజరు కాలేదు. దీంతో కోరం లేక సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ రాణి ప్రకటించారు. మళ్లీ సమావేశం నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామని ఎంపీపీ తెలిపారు.

'ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలి'

ఐనవోలు : మండలంలోని పున్నేలు క్రాస్‌లోని వరంగల్–ఖమ్మం రహదారిపై ఉన్న సత్యం గార్డెన్‌లో నేడు (మంగళవారం) నిర్వహించనున్న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి శ్రేణులు తరలిరావాలని పార్టీ మండల అధ్యక్షుడు పోలెపల్లి శంకర్‌రెడ్డి కోరారు. ఉదయం 11 గంటలకు సమ్మేళనం మొదలౌతుందని పేర్కొన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ ప్రభాకర్, జెడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్ బాబు, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరు కానున్నట్లు తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ, అనుబంధ విభాగాల శ్రేణులు, సొసైటీల డైరెక్టర్లు, రైతుబంధు సమితి నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కాంట్రాక్టు లెక్చరర్ల ఆవేదన

విద్యారణ్యపురి: ప్రభుత్వ కళాశాలల్లోని కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రం వద్ద భోజన విరామ సమయంలో నాల్గవ రోజు సోమవారం కాంట్రాక్టు లెక్చరర్లు ప్లకార్డులు పట్టుకుని మౌన ఆవేదనను వ్యక్తం చేశారు. ఈమేరకు క్యాంపు ఆఫీసర్ జిల్లా డీఐఈఓ గోపాల్, ఏసీఓ జనరల్ –1 ధర్మేంద్ర, ఏసీఓ జనరల్ –2 కవితకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కాంట్రాక్టు లెక్చరర్ల అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా (475) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్, బాధ్యులు విజయమోహన్, రాజిరెడ్డి, హరగోపాల్, గణేష్, రవికుమార్, కిరణ్, తాగ్యాయి అశోక్, సువర్ణ, రజియా, రాయపర్తి శ్రీను, మహేందర్ పాల్గొన్నారు.

ఆదర్శవంతమైన సొసైటీయే లక్ష్యం

- డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు



భూమిపూజ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

ఐనవోలు : మండలంలోని నందనం రైతు సేవా సహకార సొసైటీని (ఎఫ్ఎస్‌సీఎస్) ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు తెలిపారు. ఆ సొసైటీ ఆధ్వర్యంలో నాబార్డ్ నిధులతో మండలంలోని రెడ్డిపాలెంలోని సొసైటీ స్థలంలో చేపట్టిన ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకు సోమవారం ఆయన భూమిపూజ చేసి మాట్లాడారు. సొసైటీ ఆదాయ మార్గాలను పెంచుకోవడంలో భాగంగా మండల కేంద్రంలో ఇటీవల గోడౌన్లతోపాటు మార్ట్ ఏర్పాటు చేశామన్నారు. ఆత్మనిర్భర్ భారత్ స్కీంలో భాగంగా నాబార్డ్ నుంచి మంజూరైన రూ.1.14 కోట్లతో ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. సొసైటీ ద్వారా ఇప్పటికే అత్యాధునిక టెక్నాలజీతో సార్టెక్స్, పోర్టిఫైడ్ రైస్ మిల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. నాబార్డ్ నిధులు మంజూరు కాగానే ఆ పనులు చేపడతామన్నారు. సొసైటీని లాభాల బాట పట్టించి జిల్లాలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్ జి.రమేష్, సొసైటీ వైస్ చైర్మన్ తక్కళ్లపెల్లి చందర్‌రావు, డైరెక్టర్లు వడిచర్ల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, రామచంద్రం, సంపత్, ఏసోబు, కుమార్, పద్మ కుమారస్వామి, ఇంజనీర్ కొంగ మోహన్, నాయకులు రాజశేఖర్, సత్యం, దేవదాసు, శ్రీను, యాదగిరి, బుచ్చయ్య, సీఈఓ సంపత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ వినియోగించుకోవాలి

- ఎన్పీడీసీఎల్ సీజీఎం అశోక్‌కుమార్



మీటర్లు అందజేస్తున్న అధికారులు

ఆత్మకూరు : ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్‌ను వినియోగించుకోవాలని ఎన్పీడీసీఎల్ సీజీఎం అశోక్‌కుమార్ కోరారు. మండలంలోని నీరుకుళ్ల, పెంచికలపేట గ్రామాల్లోని విద్యుత్ స్తంభాలను ఎన్పీడీసీఎల్ అధికారులు సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీజీఎం అశోక్‌కుమార్ మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీలకు విద్యుత్ వినియోగంలో రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. అక్రమ విద్యుత్ వినియోగానికి పాల్పడితే కేసులు నమోదు చేస్తామన్నారు. సుమారు వంద మంది రుసుము చెల్లించడంతో కొత్తగా విద్యుత్ మీటర్లు అందజేసినట్లు తెలిపారు. వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించే దిశగా సిబ్బంది పని చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఈ (ఆపరేషన్స్) వెంకటరమణ, డీఈ సామ్యానాయక్, ఏడీఈ దేవేందర్, డీపీఈ రఘు, ఏఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీజీసీజీటీఏ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక



నియామక పత్రాలు అందిస్తున్న రాజయ్య

పరకాల : తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ గెజిటెడ్ టీచర్స్ (టీజీసీజీటీఏ) పరకాల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఆర్.కుమారస్వామి, ఎ.అనిల్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి డాక్టర్ వి.రాజయ్య తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023–25 విద్యా సంవత్సరాలకు సంబంధించి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అనంతరం రాజయ్య నియామక పత్రాలు అందజేశారు. అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శులు కుమారస్వామి, అనిల్‌కుమార్ మాట్లాడారు. తమపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు కళాశాల అభివృద్ధికి, లెక్చరర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అధ్యక్ష, కార్యదర్శులకు ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్‌కుమార్, స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ ఎం.నవీన్, జిల్లా సెక్రటరీ ఎం.రవికుమార్, అధ్యాపకులు డాక్టర్ ఎం.అరుణ, సిహెచ్ సుస్మిత, పి.సుబాషిణి, డాక్టర్ ఎల్.ఇందిరదేవి తదితరులు అభినందనలు తెలిపారు.

పీఎంజేజేబీవై బీమా చెక్కు అందజేత



చెక్కు ఇస్తున్న సర్పంచ్, తదితరులు

కమలాపూర్ : మండలంలోని ఉప్పల్‌లోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఉప్పల్‌కు చెందిన బండారి స్వరూపకు ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన కింద మంజూరైన రూ.2 లక్షల చెక్కును స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్‌రావు మాట్లాడారు. స్వరూప భర్త బండారి శ్రీనివాస్ తెలంగాణ గ్రామీణ బ్యాంకులో పీఎంజేజేబీవై పథకం కింద పాలసీ చేశాడని, ప్రమాదవశాత్తు అతను మృతి చెందడంతో ఆయన భార్యకు పరిహారం చెక్కు మంజూరైందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు, ఉపసర్పంచ్ మొర్రి ఓదెలు, బ్యాంకు మేనేజర్ ధరావత్ గిర్మోజీ నాయక్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీకి గుణపాఠం తప్పదు'



మాట్లాడుతున్న గద్దల సుకుమార్

ఐనవోలు : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో పెట్టకుండా మాదిగలను మోసం చేస్తున్న క్రమంలో రానున్న ఎన్నికల్లో బీజేపీకి గుణపాఠం తప్పదని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గద్దల సుకుమార్ స్పష్టం చేశారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఎంఎస్పీ మండల ఇన్‌చార్జ్ కట్కూరి ప్రవీణ్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన ముఖ్యనాయకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా సుకుమార్ హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి ఓట్లు దండుకుని గద్దెనెక్కి తదనంతరం మోసపూరితంగా వ్యవహరిస్తోందంటూ కేంద్రంలోని బీజేపీ వైఖరిని ఎండగట్టారు. భవిష్యత్ కార్యాచరణను రూపొందించేలా ఈనెల 17, 18 తేదీల్లో ఎమ్మార్పీస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల జాతీయ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో ఎంఎస్పీ నాయకులు బొక్కల నారాయణ, మారపల్లి సురేందర్, కట్కూరి రమేష్, వస్కుల ప్రణయ్, సింగారపు చంద్రమౌళి, ఎం.మల్లేశం, ఎం.కరుణాకర్, జి.రవీందర్, బి.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

హన్మకొండ: అభివృద్ధిలో ప్రతీఒక్కరు భాగస్వాములు కావాలని, బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని 57వ డివిజన్ కార్పొరేటర్ నల్ల స్వరూపరాణి సూచించారు. హనుమకొండ టీవీ టవర్ కాలనీలోని స్వగృహంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య స్వరూపరాణి జన్మదిన వేడుకలు సోమవారం రాత్రి జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ 57వ డివిజన్ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్, నాయకులు చెరుకు వెంకట రాజిరెడ్డి, బంక రమేష్, బొల్లు రవి, కటంగూరి నర్సింహరెడ్డి, కృష్ణారెడ్డి, మల్లారెడ్డితో తదితరులు పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి



సదస్సులో మాట్లాడుతున్న మంద శ్రీకాంత్

విద్యారణ్యపురి: టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు మిశ్రీన్‌సుల్తానా, కార్యదర్శి మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండలో విన్నర్ కోచింగ్ సెంటర్‌లో విద్యార్థి నిరుద్యోగ సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 11న హైదరాబాద్‌లో చేపట్టనున్న మహాదీక్షను విజయవంతం చేయాలని కోరారు. సదస్సులో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, కేయూ అధ్యక్షుడు సభావత్ హతిరామ్, సాయి, రూపేష్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ పనుల్లో నిర్లక్ష్యం

ఐనవోలు : మండలంలోని గర్మిళ్లపెల్లి గ్రామంలోని రెడ్డి కమ్యూనిటీ హాల్‌కు మరమ్మతులు, ప్రహరీ నిర్మాణ పనులు చేపట్టడంలో అధికార పార్టీ నాయకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కట్టా రాంరెడ్డి తెలిపారు. గ్రామంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. మరమ్మతులు, ప్రహరీ నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సీడీఎఫ్ నుంచి రూ.5 లక్షలు మంజూరు చేయగా 2017 అక్టోబర్ 18న శిలాఫలకం వేసి అంతటితో సరిపెట్టారని ధ్వజమెత్తారు. అధికార పార్టీ నాయకుడు అగ్రిమెంట్ చేసుకుని ఆరేళ్లు గడుస్తున్నా పనులు చేయించడం లేదని చెప్పారు. ఎమ్మెల్యే రాజయ్య చొరవ తీసుకుని పనులు పూర్తయ్యేలా చూడాలని కోరారు. సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు ఈదుల వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మారెపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బీరం కృష్ణారెడ్డి, బీరం కిశోర్‌రెడ్డి, గోలి మల్లారెడ్డి, బీరం సమ్మిరెడ్డి, బీరం ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేత



ఐనవోలు : పాలకుర్తి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలను రజక కులానికి చెందిన నాయకులకు కేటాయించాలని కోరుతూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నేషనల్ జాయింట్ కోఆర్డినేటర్, మధ్యప్రదేశ్ ఓబీసీ సెల్ ఇన్‌చార్జ్ ఉల్లెంగుల యాదగిరి ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. తొలుత రేవంత్‌రెడ్డిని యాదగిరితోపాటు చిట్యాల ఐలమ్మ మనుమడు రాంచందర్ హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వినతిపత్రం అందించి మాట్లాడారు.

రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్‌కు తీవ్రగాయాలు

దామెర : రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని ఊరుగొండ సమీపంలోని 163వ నంబర్ జాతీయ రహదారిపై సోమవారం రాత్రి చోటు చేసుకుంది. 108 సిబ్బంది, స్థానికుల కథనం ప్రకారం.. హనుమకొండలోని హంటర్ రోడ్డు ప్రాంతానికి చెందిన గుగ్గిళ్ల ప్రసాద్ ములుగు పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. సోమవారం ఆయన విధులు ముగించుకొని హనుమకొండకు వస్తుండగా ఊరుగొండ వద్దకు రాగానే అక్కడ జరుగుతున్న జాతీయ రహదారి పనుల కోసం చేపట్టిన బ్రిడ్జి గుంతలో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంతో సహా పడిపోయాడు. దీంతో అతడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు స్పందించి 108కి కాల్ చేయడంతో సిబ్బంది ఇమ్రాన్, మహేందర్ ఘటనా స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స చేసి ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. కాగా అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

నేడు నీటి సరఫరా బంద్

వరంగల్ అర్బన్: వరంగల్ దేశాయిపేట ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ పరిధిలో మంగళవారం నీటి సరఫరా ఉండదని బల్దియా నీటి సరఫరా విభాగం ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశాయిపేట లేబర్‌అడ్డా 80 ఫీట్ల రోడ్డు ప్రాంతంలో ప్రధాన పైపులైన్ లీకేజీకి మరమ్మతు చేస్తున్న క్రమంలో దేశాయిపేట, ఎస్ఆర్‌టీ, చార్‌బౌలి, కాశిబుగ్గ, ఏనుమాముల, ముచ్చర్ల, ఐ–హాస్పిటల్, మట్టెవాడ, గోవిందరాజుల గుట్ట, వరంగల్ చౌరస్తా, కొత్తపేట, ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదని వివరించారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

దేశాయిపేట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ సౌజన్యంతో శ్రీశ్రీకళావేదిక, ఇంద్రాణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నలభై ఎనిమిది గంటలపాటు ప్రపంచ రికార్డు కోసం నిర్వహించిన ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని అద్భుతమైన కవితాగానం చేసిన 3వ డివిజన్‌లోని పైడిపల్లి ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు తంగెళ్లపల్లి ఆనందాచారిని నిర్వాహకులు ఆదివారం సన్మానించారు. ఈమేరకు ఆనందాచారిని శ్రీశ్రీకళావేదిక అధ్యక్షుడు కత్తిమండ ప్రతాప్, ప్రోగ్రాం ఆర్గనైజర్ రమావతి, కన్వీనర్ హరిసర్వోత్తమ నాయుడు, ప్రధాన కార్యదర్శి ఈశ్వరీ భూషణం, చిట్టిసిద్ధ లలితఅమ్మాజీ, తెలంగాణ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి అభినందించారు. ఆనందచారికి పైడిపల్లి పాఠశాల హెచ్ఎం జలజ, ఉపాధ్యాయులు కళాధర్, ఆనంద్, శ్రావణ్‌కుమార్, రాధాకృష్ణ, శోభన్‌బాబు, జన్ను బాబు, నాగలక్ష్మి, శివప్రియ, విజయలక్ష్మీరాణి, రహమత్‌బీ, అనిత అభినందనలు తెలిపారు.

జాతీయ శిబిరానికి విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాస్

ధర్మసాగర్ : 'ఏక్ భారత్–శ్రేష్ఠ భారత్' ఇతివృత్తంతో పంజాబ్ రాష్ట్రంలోని పాటియాలలో మే 15 నుంచి 26 వరకు జరగనున్న జాతీయ శిబిరానికి తెలంగాణ నుంచి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులు వల్లెపు మహేశ్వరి, జి.హరికృష్ణ ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ ఆస్నాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో వారిని సోమవారం ఆయన అభినందించి మాట్లాడారు. విద్యార్థులు మహేశ్వరి, హరికృష్ణ సాంస్కృతిక విభాగంలో ఎంపికైనట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా నృత్య రూపకాలను ప్రదర్శించాలని సూచించారు. కళాశాలలో విద్యా ప్రమాణాల్లో, సాంస్కృతిక క్రీడా పోటీల్లో ఉన్నత స్థాయి శిక్షణ అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. తల్లిదండ్రులు పిల్లలను స్థానిక కళాశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు, లెఫ్టినెంట్ గణేష్, జీఓ జ్యోతి, రాములు తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ రహిత సమాజమే ధ్యేయం

- మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత రామకృష్ణ



శిబిరాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ సోదా అనిత

పరకాల : అంధత్వ రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ తెలిపారు. మున్సిపాల్టీ పరిధిలోని 15వ వార్డులో కౌన్సిలర్ చందుపట్ల సుజాత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు, అద్దాలు అందజేస్తారని తెలిపారు. అనంతరం కౌన్సిలర్ సుజాత మాట్లాడారు. కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయ్‌పాల్‌రెడ్డి, కౌన్సిలర్లు మడికొండ సంపత్, పోరండ్ల సంతోష్, పసుల లావణ్య, బండి రాణి, శనిగరపు రజని, మార్క ఉమాదేవి, కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్ అలీ, బీఆర్ఎస్ పార్టీ వార్డు కమిటీ అధ్యక్షుడు పోచంపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఏరుకొండ అవినాష్, హాజీమియా, పార్టీ పట్టణ ప్రచార కార్యదర్శి బొచ్చు జెమిని, డాక్టర్ సిరికొండ అనుహ్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

'క్షయ' నిర్మూలన సామాజిక బాధ్యత



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, తదితరులు

ఆత్మకూరు : క్షయ వ్యాధి నిర్మూలనను సామాజిక బాధ్యతగా అక్కంపేట సర్పంచ్ ఎన్కతాళ్ల విజయ హంకాల్ అభివర్ణించారు. క్షయ వ్యాధి నిర్మూలన విభాగం ఆధ్వర్యంలో మండలంలోని ఆ గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ నుంచి సోమవారం నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్షయ వ్యాధి పట్ల ప్రజలు అవగాహన పెంచుకుని చైతన్యవంతం కావాలని సూచించారు. క్షయ నిర్మూలనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రామచంద్రం, డాక్టర్ శాంతిప్రియ, సూపర్‌వైజర్లు రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, హెచ్‌వీ నర్సమ్మ, లోరా, సరిత తదితరులు పాల్గొన్నారు.

'గండ్ర సత్యనారాయణపై చర్య తీసుకోండి'



ఫిర్యాదు చేస్తున్న ఎంపీపీ, తదితరులు

శాయంపేట : టీపీసీసీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ తిరుపతిరెడ్డి మాట్లాడారు. సత్యనారాయణరావు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని దుర్భాషలాడుతూ తప్పుడు ప్రచారం చేస్తున్నాడని ఆరోపించారు. ఎమ్మెల్యే గండ్ర దంపతులకున్న ప్రజాదరణను ఓర్వలేక గ్రామాల్లో తిరుగుతూ విష ప్రచారం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. బీఆర్ఎస్ శ్రేణుల సహనాన్ని పరీక్షించొద్దని హితవు పలికారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్, వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, ఎంపీపీ రాంశెట్టి లత లక్ష్మారెడ్డి, సర్పంచ్‌లు రఘుసాల సంజీవరావు, పోతు సుమలత రమణారెడ్డి, ఆకుతోట రాజేష్, ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, నాయకులు ఆకుతోట సమ్మిరెడ్డి, గాజె రాజేందర్, మారపల్లి మోహన్, దైనంపల్లి పాపయ్య, కొమ్ముల శివ, బొమ్మెన రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు కోడెదూడల పంపిణీ



దూడలను పంపిణీ చేస్తున్న మహేష్, రాజేశ్వర్‌రావు

ఐనవోలు : శ్రీమల్లికార్జున గోశాల ఆధ్వర్యంలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్, అధ్యక్షుడు గాడిపల్లి రాజేశ్వర్‌రావు చేతుల మీదుగా మండలంలోని కక్కిరాలపల్లి గ్రామంలో 10 మంది రైతులకు సోమవారం 20 కోడెదూడలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేష్ అగర్వాల్, రాజేశ్వర్‌రావు మాట్లాడారు. రైతులు గోవులను పెంచడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. గో ఆధారిత వ్యవసాయం వల్ల రైతులకు, ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. గోమూత్రం, పేడతో వ్యవసాయం చేయాలని సూచించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని కోరారు. ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తుల సాగులో గోమాత చాలా ఉపయుక్తమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కంజర్ల రమేష్, సూపరింటెండెంట్ దుర్గం రోజ, జాడి పవన్‌కుమార్, గోశాల ప్రతినిధులు గూడ యాదయ్య, యాకూబ్, రాజు, కాటబోయిన కుమారస్వామి, మహేందర్, గూబ వీరయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలి



నినాదాలు చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

కాజీపేట రూరల్: రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పసుల రాంమూర్తి డిమాండ్ చేశారు. కాజీపేట దర్గాలోని అంబేడ్కర్ భవనంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బందెల యాదలక్ష్మి అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవిని మహిళకు కేటాయించాలని సూచించారు. హైదరాబాద్‌లో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ బౌద్ధ సంప్రదాయం ప్రకారం జరగాలని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు బందెల యశోద, కనకలక్ష్మి, కుమమల్ల సుజాత, రమేష్‌కుమార్, ఉసిల్ల దయాసాగర్, మన్నె శ్రీనివాస్, బందెల రజిత, మన్నె లత, గుడిపాటి విజయలక్ష్మి, బండి సతీష్, పూనమల్ల సుచరిత, బందెల కళావతి, బందెల రాజేశ్వరి, కునమల్ల వాణి, నెలకంటి సుభద్ర పాల్గొన్నారు.